# TATA MID CAP GROWTH FUND

(An Open-ended Equity Scheme)

TATA MUTUAL FUND

Expertise that's trusted



## భవిష్యత్తు కోసం ఆలోచించండి. నేడే వృద్ధిలో పెట్టుబడి పెట్టండి.

ఈ కింది వాటిని కోరుకునే# పెట్టుబడిదారులకు ఈ ప్రొడక్ట్ అనుకూలమైనది:

- దీర్ఘ కాలంలో మూలధనం వృద్ధి
- వృద్ధికి అవకాశం ఉన్న మిడ్ కంపెనీల యొక్క ఈక్విటీ మరియు ఈక్విటీ సంబంధ ఇన్‌స్ట్రుమెంట్లలో ప్రధానంగా పెట్టుబడి.
- స్కీమ్ **అధిక రిస్కుగా** ■ **(గోధుమరంగు)** వర్గీకరించబడింది. తమ అసలుకు అధిక రిస్కు ఉంటుందనే విషయం పెట్టుబడిదారులు అర్థంచేసుకోవాలి.

**#ప్రొడక్ట్ తమకు సరిపోతుందా అనే విషయం గురించి సందేహం ఉంటే పెట్టుబడిదారులు వాళ్ళ ఆర్థిక సలహాదారులను సంప్రదించాలి.**

**గమనిక:** రిస్కు ఇలా సూచించబడుతోంది:

(గోధుమరంగు) తమ అసలుకు అధిక రిస్కు ఉంటుందనే విషయం పెట్టుబడిదారులు అర్థంచేసుకోవాలి.

(పసుపుపచ్చరంగు) తమ అసలుకు ఒకమోస్తరు రిస్కు ఉంటుందనే విషయం పెట్టుబడిదారులు అర్థంచేసుకోవాలి.

(నీలంరంగు) తమ అసలుకు తక్కువ రిస్కు ఉంటుందనే విషయం పెట్టుబడిదారులు అర్థంచేసుకోవాలి.

**మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటాయి, స్కీమ్‌కి సంబంధించిన డాక్యుమెంట్లు అన్నిటినీ జాగ్రత్తగా చదవండి.**

## పెట్టుబడి సిద్ధాంతం

టాటా మిడ్ క్యాప్ గ్రోత్ ఫండ్ అనేది వైవిధ్యం గల మిడ్ క్యాప్ ఫోకస్డ్ ఫండ్. మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో మూలధన వృద్ధి అవకాశాలను గుర్తించేందుకు ఇది విస్తృతంగా పరిశోధన చేస్తుంది. బలమైన ట్రాక్ రికార్డు మరియు కార్పొరేట్ పరిపాలనతో సమర్థవంతమైన యాజమాన్యం మద్దతు ఉండి ఫండమెంటల్‌గా బలంగా ఉన్న కంపెనీల్లో పెట్టుబడి పెట్టడం టాటా మిడ్ క్యాప్ గ్రోత్ ఫండ్‌కి అవలంబించబడే పెట్టుబడి వైఖరి. బాటమ్ అప్ స్టాక్ ఎంపిక ప్రక్రియను ఫండ్ పాటిస్తుంది మరియు విలువలు కాస్తంత ఎక్కువగా కనిపించడం ప్రారంభించేంత వరకు సంబంధిత స్టాక్స్‌లో పెట్టుబడి పెడుతూనే ఉంటుంది.

## మిడ్‌క్యాప్ ఎడ్జ్

- మిడ్ క్యాప్ కంపెనీల్లో పెట్టుబడి పెట్టడం వ్యాపార జీవిత చక్రం ప్రారంభ దశలో పాల్గొనడం ద్వారా మిడ్ క్యాప్ కంపెనీల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలంలో సంపద సృష్టించేందుకు అపార అవకాశాలను కల్పిస్తుంది.
- **తగినంతగా పరిశోధన చేయకపోవడం మరియు కనుక్కోకపోవడం–** లార్జ్ క్యాప్ స్టాక్స్‌పై పుష్కలంగా పరిశోధన మరియు సమాచార అందుబాటులో ఉండగా, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో సాపేక్షికంగా తక్కువ పరిశోధన కవరేజి ఉంది. మార్కెట్ ఇంకా గుర్తించవలసి వున్న మరియు సాపేక్షికంగా ఆకర్షణీయమైన విలువలకు లభించే కంపెనీల్లో పెట్టుబడి పెట్టే అవకాశాన్ని ఇది కల్పిస్తుంది.
- **వృద్ధికి అవకాశం ఉన్న సెక్టార్లలో ఎక్కువగా ఉండటం–** వేగంగా వృద్ధి చెందుతున్న లేదా వృద్ధికి మరియు లాభాలకు అవకాశాలు ఉన్న అభివృద్ధి చెందుతున్న రంగాల్లో పెట్టుబడి పెట్టడానికి చిన్న మరియు మధ్య క్యాప్ కంపెనీలు ఎక్కువగా ఉంటాయి.
- **మెరుగైన వైవిధ్యం–** ల్యార్జ్ క్యాప్ స్టాక్స్‌తో పోల్చుకుంటే విభిన్న శ్రేణి పరిశ్రమల్లో మెరుగైన వైవిధ్యంతోకూడిన అవకాశాలను మిడ్ క్యాప్ స్టాక్స్ అందిస్తాయి. ఉదాహరణకు, సిఎన్ఎక్స్ నిఫ్టీలో లేని పరిశ్రమలు సిఎన్ఎక్స్ మిడ్ క్యాప్ ఇండెక్స్‌లో ఉంటాయి. సిఎన్ఎక్స్ నిఫ్టీలో ప్రాతినిధ్యం లేకుండా సిఎన్ఎక్స్ మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లో భాగంగా ఉన్న పరిశ్రమల్లో కెమికల్స్, హోటళ్ళు, మైనింగ్, మీడియా, ఫైనాన్షియల్ సర్వీసెస్, మొదలైనవి ఉన్నాయి. (ఆధారం: ఎన్ఎస్ఇ ఇండియా).

## టాటా మిడ్ క్యాప్ గ్రోత్ ఫండ్ దేనికి?

**పోర్టుఫోలియోపై దృష్టిసారించే మేనేజ్‌మెంట్**

- లార్జ్ క్యాప్ స్టాక్స్‌తో పోల్చుకుంటే మిడ్‌క్యాప్ ఫండ్స్‌కి తక్కువ పరిశోధన కవరేజి మరియు విజిబిలిటి ఉంటాయి. కాబట్టి మిడ్ క్యాప్ స్టాక్స్‌ని మూల్యాంకనం చేయడం కష్టం మరియు సుదీర్ఘ కాలం పాటు నిలకడగా వీటిని పర్యవేక్షించడం జరుగుతుంది. కాబట్టి బలమైన ఫండమెంటల్ పరిశోధన మద్దతు గల ఫండ్ ద్వారా మిడ్ క్యాప్‌లో పెట్టుబడి పెట్టడం జరుగుతుంది.

**కఠినమైన పరిశోధన మరియు పెట్టుబడి ప్రక్రియ**

- తక్కువ విజిబిలిటి మరియు కవరేజి వల్ల, లార్జ్ క్యాప్ స్టాక్స్‌తో పోల్చుకుంటే, మిడ్ క్యాప్ స్టాక్స్‌కి గొప్ప పరిశోధన అవసరమవుతుంది. సర్వోత్తమ స్టాక్స్‌ని ఎంపిక చేయడంతో పాటు రిస్క్ మేనేజ్‌మెంట్ పట్ల క్రమశిక్షణతోకూడిన వైఖరి మిడ్ క్యాప్‌లో పెట్టుబడి పెట్టడానికి కీలకమైనదని మేము నమ్ముతున్నాము.
- టాటా మిడ్ క్యాప్ గ్రోత్ ఫండ్ యొక్క పెట్టుబడి వైఖరి పురోగతికి అవకాశంతో బలమైన వ్యాపారాలు గల మరియు వ్యాపార ఫండమెంటల్స్ గల మరియు బలమైన యాజమాన్యంచే నిర్వహించబడుతున్న మరియు సాపేక్షికంగా ఆకర్షణీయమైన విలువలకు లభించే కంపెనీల్లో పెట్టుబడి పెట్టడం జరుగుతుంది.
- లాభాలు బుక్ చేసుకునే అవకాశాలు మరియు ద్రవ్యలభ్యత కోసం యాక్టివ్ ఎక్స్‌పోజర్ మేనేజ్‌మెంట్.

## ఎవరు పెట్టుబడి పెట్టాలి మరియు ఎందుకు

- ఒకమోస్తరు నుంచి అధిక రిస్క్‌ను తట్టుకుంటూ దీర్ఘకాలంలో సంపద సృష్టి పెట్టుబడి మార్గాన్ని కోరుకునే మరియు 3 సంవత్సరాలు లేదా ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టాలనుకునే ఈక్విటీ ఇన్వెస్టర్‌లు.
- దీర్ఘకాలిక ట్రాక్ రికార్డు గల మిడ్ క్యాప్ ఫండ్‌లో పెట్టుబడిపెట్టాలనుకునే పెట్టుబడిదారులు. అనేక బుల్ మరియు బేర్ చక్రాల్లో ఫండ్‌కి 19 సంవత్సరాలు# పనితీరును ప్రదర్శించిన ట్రాక్ రికార్డు ఉంది.
- సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (ఎస్ఐపిలు) ఉపయోగించి పెట్టుబడి పెట్టడం ద్వారా మిడ్ క్యాప్‌ల్లో పెట్టుబడి పెట్టడాన్ని కూడా పెట్టుబడిదారులు పరిశీలించవచ్చు.

**#స్కీమ్‌ని గతంలో టాటా గ్రోత్ ఫండ్‌గా పిలిచేవారు. స్కీమ్ చరిత్ర కోసం, దయచేసి మా వెబ్‌సైట్‌లో టాటా మిడ్ క్యాప్ గ్రోత్ ఫండ్ యొక్క ఎస్ఐడిని/అనుబంధాలను చదవండి. www.tatamutualfund.com.**

పంపిణీచేసినవారు: